BHARATH SAMACHAR DIGITAL

2, నవంబర్ 2026, సోమవారం భారత్ సమాచార్

ఝూన్సీ లింగాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల పనులపై ఆరా





భారత్ సమాచార్, మెదక్ జిల్లా: రామాయంపేట మండలం ఝూన్సీ లింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని ప్రత్యేక అధికారి, తహసీల్దార్ రజనీకుమారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో పర్యటించిన ఆమె, ఇళ్ల నిర్మాణాల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు.



ఇళ్లు మంజూరైనప్పటికీ నిర్మాణ పనులు ఇంకా ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడి అవగాహన కల్పించారు. సంబంధిత కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుంటూ వీలైనంత త్వరగా నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రజనీకుమారి తెలిపారు.



ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మానెగళ్ల రామకృష్ణయ్య, గ్రామ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar